సా—7.30 [illegible] 8.00 [illegible] 8.30 [illegible] 8.45 [illegible] 9.00 [illegible] 10.00 [illegible]

విజయవాడ

367.1 మీటర్లు

ఉ—6.00 [illegible] 6.10 [illegible] 6.45 [illegible] 6.50 [illegible] 7.15 [illegible] 7.10 [illegible]

మ—12.30 [illegible] 1.00 [illegible]

సా—6.00 [illegible] 6.05 [illegible] 6.15 [illegible] 6.30 [illegible] 7.15 [illegible] 7.45 [illegible] 8.00 [illegible] 9.15 [illegible] 9.30 [illegible] 10.55 [illegible]

మద్రాసు—ఎ

(416.7 మీటర్లు)

ఉ—6.00 [illegible] 6.45 [illegible] 7.30 [illegible] 8.00 [illegible] 8.45 [illegible] 9.15 [illegible] 10.30 [illegible] 11.00 [illegible]

సా—12.30 [illegible] 1.00 [illegible] 1.30 [illegible] 1.45 [illegible]

[illegible] 6.30 [illegible] 6.45 [illegible] 8.00 [illegible] 8.30 [illegible] 8.40 [illegible] 9.15 [illegible] 10.30 [illegible] 11.00 [illegible]

ఇప్పుడు ఇండియాలోలభిస్తున్నది

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. ఆషాఢ శు. విదియ : 1968 ఎం. జూన్ 27 గురువారం గురు: విదియ: పూర్తి,పునర్వసు:రా.11.43, వర్జ్యం : ప. 10.43 మొదలు 12.27 వరకు.

1968 సం. జూన్ 28 శుక్రవారం శుక్ర : విదియ. ఉ. 6.47, పుష్యమి : రా. 1.22, వర్జ్యం : ప. 8.16 మొదల 9.59 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యు నరించిన
నరవర యప్రియము తన వనంబునకు : దా
పొరులకు నవి సేయకని
పరాయణము పరధర్మపథము కెల్లన్.
మహాభారతం.

శ్రీ కీలకనామ సం. ఆషాఢ శు. విదియ : గురువారం

బీహార్‌లో పరిస్థితి

—:o:—

క్రిందటి జనరల్ ఎన్నికల అనంతరం బీహార్‌లో అస్థిర మూడు ప్రభుత్వాలు పతనం అయినాయి. ముందటిది పి సంయుక్త సంఘటన ప్రభుత్వం. తర్వాతది శోషిత్ దళ్ ప్రభుత్వం. ఇప్పుడు ఉన్నది ఇంకో సంయుక్త వి. డి. ప్రభుత్వం. ఈ నాలుగు ప్రభుత్వాల పతన పరిస్థితి కాంగ్రెసుపార్టి పాత్రగాని, శ్రీ కామాఖ్యా నారాయణ్ సింగ్ పార్టి పరిస్థితిగాని చెప్పేటంత తగినవిగా లేవు ఏ ప్రభుత్వాన్నీ వీరు స్థిరంగా నిలవనీయలేదు. అందువల్ల ఇక ఈ రాష్ట్రంలో ఇంకొక పార్టిని పిలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యవలసిందిగా గవర్నరుకో రాలని వాంఛించేవారు ఎవరన్నా ఉంటే, వారు ఆ రాష్ట్రాన్ని ఇంకో అయోమయంలోకి నెడ్డిస్తాయి డానికి ప్రయత్నిస్తున్నారనే చెప్పవలసి ఉంటుంది.

శ్రీ భోలా పాశ్వాన్ శాస్త్రి మంత్రివర్గం రాజీనామా చేసిన అనంతరం ఆ రాష్ట్రం కాంగ్రెస శాసనసభా పక్షం నాయకుడు శ్రీ మహేష్ ప్రసాద్ సిన్హా చేసిన వాదం చాలా అవసవ్యంగా ఉంది. ఈ వాదాన్ని పరికిస్తే బీహార్‌లో మధ్యంతర ఎన్నికలంటే కాంగ్రెసు భయపడుతున్న జాడ కూడా కనిపిస్తున్నది. రెండు రోజుల క్రిందట శ్రీ పశా.స్శాస్త్రి మంత్రివర్గం శ్రీ ఎం. పి సిన్హా వాదిస్తున్నట్లు మైనారిటీలో పడిందని అంగీకరించినా, కాంగ్రెసుకు ఆ శాసన సభలో ఆ రోజున మెజారిటీ ఉన్నదని ఎవ్వరూ చెప్పలేరు. పైగా ఇప్పుడు కూడా ఆ కాంగ్రెసు పార్టి మెజారిటీని సాధించగలదన్నది, సాధించినా నిలుపుకోగలదన్నది అనుమానాస్పదమైన విషయంగా కనిపిస్తున్నది. అందువల్ల బీహార్ లో గవర్నర్‌కు ఇప్పుడు ఒక్కటే మార్గం ఉంది. అది శాసనసభను రద్దు చేసి,మధ్యంతర ఎన్నికలు జరపాలని కేంద్రానికి సిఫారుసు చెయ్యడం—అంటే రాష్ట్రాన్ని రాష్ట్రపతి పరిపాలన క్రిందకు తీసుకురావడం. ఇన ఒక్కటే అయం చెయ్యవలసిన పనిగా తోస్తుంది.

బీహార్‌లో ఇప్పుడు వేరే ఇంకో పార్టికి ఇంకో మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేసే అవకాశం ఇచ్చారే అనుకోండాం. ఆ పార్టిగాని, లేక ఆ పార్టీ ఇంకో పార్టీతో కలిసి పెట్టిన ప్రభుత్వంగాని ఎంతకాలం నిలుస్తాయి? అంతవరకు ఆ రాష్ట్రం యొక్క రాజకీయాలు విచిత్ర గతుల్లో పడిపోతూ మూడు ప్రభుత్వాలు కూలిన అనంతరం ఇంకో ప్రభుత్వం కొత్తగా ఏర్పడి స్థిరంగా నిలుస్తుందనుకోవడమే హేతువిహితంగా తోచదు. ఇందుకు ఆ రాష్ట్రంలో పూర్తి మెజారిటీ ఉన్నవర్గం అంటూ ఏ ఒక్కటీ లేకపోవడం ఒక కారణం. రెండో కారణం మూడికి పడుతున్న రాజకీయ ఎత్తులలో పిలకిడి అంటూ లేకపోవడం ఈ రెండు కారణాల వల్లను ఆ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి కుదుట పడిక, అస్థిరత్వం పాలు అయిపోతున్నది. ఇప్పుడు అటు కేంద్రం బాధ్యత అయినా,ఇటు గవర్నరు బాధ్యత అయినా లేక ఆ రాష్ట్రంలోని వివిధ రాజకీయ పక్షాల బాధ్యత అయినా, అచ్చట రాజకీయ పరిస్థితిని గురించి, నూతనమైన మదింపునకు పూనుకోవడం ఒక్కటే గా కనిపిస్తున్నది. మరి ఆ మదింపు మధ్యంతర ఎన్నికల ద్వారా మాత్రమే జరగవలసి ఉంది.

పంజాబు రాజకీయాలు

కాంగ్రెసు ఎత్తులో ఏకాభిప్రాయ సాధన

చండీఘర్, జూన్ 25 : పంజాబు రాజకీయ స్థితిలో వెంటనే మార్పురావాలని శాసన సభా కాంగ్రెస్ పక్షంలోని అసంతృప్తులు యిప్పుడు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

శాసనసభా పక్షంలోని సీనియర్ నాయకులలో చర్చల అనంతరం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జైల్‌సింగ్ విలేకరులతో ప్రసంగిస్తూ శ్రీయుతులు గురుముఖ్ సింగ్ ముసఫిర్, దఫ్‌బాస్, నిరంజనసింగ్‌తారిల్, హరిచరణసింగ్ బ్రార్ వంటి నాయకులు పార్టీ సమైక్యత కోసరం తమతో కలసి పని చేయటానికి అంగీకరించినట్లు తెలియజేశారు.

ఈ లోగా, శాసనసభాపార్టీ నాయకత్వం నుండి శ్రీ రారేవాలాను తొలగించాలంటూ, కాంగ్రెస్ అధ్యక్షునికి సమర్పించిన విజ్ఞాపన పత్రంపై సుమారు పదిమంది సభ్యులు సంతకాలు చేసినట్లు గూడా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు జనరల్ మోహనసింగ్‌కు సమర్పించగలిగారు.

జూన్ రెండవ తేదీన కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు పంజాబు పరిస్థితిపై శ్రీ జైల్‌సింగు నివేదిస్తారు.

రాష్ట్రంలో యిప్పటికీ కాంగ్రెసు ఏకైక పెద్ద రాజకీయ పక్షం. బాధ్యతాయుతంగా కాంగ్రెసు పార్టి తన విధులను నిర్వహించి ప్రజల ఆశలకు అనుగుణంగా మెలగాలని ఆయన విలేకరులతో చెప్పారు.

నేడు శ్రీ జైల్‌సింగుతో చర్చలు జరిపిన వారిలో శ్రీ ఛఛ్‌బాస్, శ్రీ మోహన్‌లాల్, శ్రీ దర్బారా సింగు, శ్రీ మోహన్‌సింగు, శ్రీ హంసరాజ శర్మ, శ్రీ హరిచరణ సింగు బ్రార్, శ్రీ రాజేంద్రసింగులు వున్నారు.

మారిన పరిస్థితికి అనుగుణంగా ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ సింగ్ గిల్‌ను తిరిగి కాంగ్రెస్‌లోకి రీనుకుపరచటానికి కాంగ్రెస్‌లో ఒక వర్గం ప్రయత్నాలు చేస్తున్నది.

కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థనకి అనుగుణంగానే తాను వ్యవహరించగలనని శ్రీ గిల్ కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి తెలియజెప్పటానికి కాంగ్రెస్‌పార్టీలోని వర్గాల నైతికులను ఆయన జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.

గిల్ పునఃప్రవేశంపై కాంగ్రెసులో విభేదాలు

కాంగ్రెస్‌పార్టీలో శ్రీ లక్ష్మణసింగ్ గిల్‌ను, ఆయన సహచరులను తిరిగి చేర్చుకొనే అంశంపై ప్రదేశ్ కాంగ్రెస్‌లో యింకా విభేదాలు వున్నట్లు తెలుస్తున్నది. ఒకవేళ వారిని తిరిగి చేర్చుకొనేటట్లయితే ఎప్పుడు చేర్చుకొనాలి అనే అంశంపైగూడా పార్టీలో విభేదాలు వున్నాయి.

ఇది యిలా వుండగా భూకుమతాల గరిష్ఠ పరిమితిని 30 ఎకరాలనుండి 40 ఎకరాలకు పెంచాలన్న ప్రతిపాదన పట్ల జనతాపార్టీ, కాంగ్రెస్‌పార్టీలమధ్య తీవ్ర విభేదాలు తలయెత్తినవి.

కాంగ్రెసుతో చర్చించకుండా విధాన నిర్ణయాలు వద్దు

కాంగ్రెస్ పార్టీతో సంప్రతించకుండా విధాన నిర్ణయాలు ఏవీ చేయవలదని శ్రీ జైల్ సింగ్ ముఖ్యమంత్రితో సలహాయిచ్చారు. భూకుమతాల విషయంలో చేయబడిన ప్రతిపాదనను శాసనసభా కాంగ్రెస్ పార్టీనాయకుడు శ్రీ రారేవాలా నిరసించారు. (యు.ఎన్.ఐ.)

—:o:—

రష్యా విదేశాంగ విధానం

గ్రోమికో ముఖ్యప్రసంగ చేయగలరట

మాస్కో, జూన్ 25: ఇప్పుడు జరుగుతున్న సోవియట్ యూనియన్ పార్లమెంటు సమావేశాలలో విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో ముఖ్యప్రసంగం చేస్తారని తెలుస్తోంది.

8 మాసాల అనంతరం సోవియట్ సుప్రీం పార్లమెంటు సమావేశం ప్రారంభమైంది. 1500 మంది ప్రతినిధులు వేర్వేరు రిపబ్లిక్‌లనుండి హాజరైనారు. శ్రీ ఆండ్రీ గ్రోమికో ప్రసంగంలో అధ్యక్షుడు జాన్సన్ యింటిపై బెల్జిన్ పై రష్యా ఆదిపత్యం సహకారానికై చేసిన విజ్ఞప్తి పై ప్రస్తావ్యాన్ని వుండగలదని భావించబడుతుంది. నేడు పార్లమెంటు ఆరోగ్యమంత్రి నివేదిక విన్నది.

వివాహబంధం కుటుంబ చట్టానికి సంబంధించి చేయదగు మార్పులగురించి పార్లమెంటు చర్చించింది. ఈ నూతన సవరణల మేరకు విడాకులు యివ్వడానికి కొన్ని నిర్బంధాలు ఏర్పాటు అవుతాయి. గర్భవతి అయిన భార్యకు, బిడ్డ పుట్టిన ఏడాది దాకా విడాకులు యివ్వరాదు. అలాగే అవివాహిత బిడ్డలకు అక్రమ సంబంధంవల్ల పుట్టారు. అన్న మాట రాకుండా కల్పితమైన పేరు, వారి జనన సర్టిఫికేట్‌లలో తండ్రి పేరుగల కాలిలో నింపాలనే యోచన కూడా వున్నది.

కుటుంబ విషయంలో సంయుక్తసోషలిస్టు పార్టీ పద్ధతి చూడండి. వెనకబడిన తరగతులవారు వున్నారంటే, వారికి మంచి చెయ్యవలసిందే. ఈ మంచి వారికి జరగాలని అందరూ చెబుతూనే వున్నారు. అందువల్ల సంయుక్త సోషలిస్టుపార్టి వారంటే కొంత మెరుగా కన్పించాలని, ఉద్యోగాలలోను, రాజకీయమైన పదవులలోను ఆ వెనకబడి వున్న వారికి 60 శాతం వాటాను వాగ్దానం చేసింది. సవర్ణులలో జనసంఘానికి బలం వుంది. క్రింది తరగతులలో బలం అంతా కమ్యూనిస్టులది. అందువల్ల ఈ రకమైన ఎత్తులో అటు వారిని, ఇటు వీరిని దెబ్బకొట్టి, కొంతలో బలం పుంజుకోవడమే యీ సంయుక్తసోషలిస్టు పార్టీ వూహించి వుంటుంది. అయితే ఇచ్చట కమ్యూనిస్టులు వున్నారంటే, వారు ఈ వెనకబడి వుండటం అన్న దానిని వర్గ దృష్టితో పరిశీలిస్తారు తప్ప, కులం దృష్టితో చూడరు. అందువల్ల

సింహావలోకనం:

సంయుక్త సోషలిస్టు పార్టీ

సంయుక్తసోషలిస్టుపార్టీ గొప్పతనంకోసం పుట్టలేదు. కాని కొంతకాలం గొప్పతనం వచ్చి ఆ పార్టీ మీద పడే లక్షణాలు కన్పించాయి. అందుకు కొన్ని పరిస్థితులు కలిసి వచ్చాయి. ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. దానితో ఈ పార్టీ పరిస్థితి తిరిగి పిట్టంగా కదుతోంది. ఇప్పుడు ఈ పార్టీకి సంభవించిన సంకట స్థితిని ఇచ్చే, ఏ సమస్య వున్నదో, ఆ సమస్యను ముఖాముఖిని ఎదుర్కొనడం ఎట్లాగో ఆలోచించుకొనక, ఆ పార్టీ నాయకులు అనేక రకాలయిన గమ్మత్తులు చేస్తున్నారు. ఒక గమ్మత్తు కంటే, ఇంకో గమ్మత్తు అవసవ్యంగా కన్పిస్తున్నది.

హరిద్వారంలో యీమధ్య ఈ సంయుక్త సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం సమావేశం జరిగింది. ఆ సమావేశంలో పాల్గొన్నవారు శ్రీ మధులిమాయే కాంగ్రెస్ వ్యతిరేకత మారిపోలేదని, ఆ పద్ధతి ఇప్పుడు నచ్చడం లేదన్న మాట నిజమని అంగీకరించారు. ఈ పార్టీ యొక్క తర్వాతి అంటే ఇంతవరకు అంగీకరించిన పద్ధతిని వుంటూ వచ్చింది. ఇప్పుడు కాంగ్రెస్ అంటే వ్యతిరేక భావం లగ్గిపోతూ వుంటే, ఈ పార్టీ, ప్రత్యామ్నాయమైన మార్గం ఏమిటి? అది కన్పించడంలేదు. అందువల్ల శ్రీ లిమాయే సాహస ప్రక్రియ పద్ధతిగా వచ్చారు. ఇట్లా చేయడం ఈ పార్టీ నాయకులకు కొత్తకాదు. పూర్వం గూడా ఇట్లా చేసినవారు వున్నారు.

ఈ సందర్భంగా శ్రీ లిమాయే భారత దేశపు యువకులకు నాల్గు మహాయాత్రా స్థలాలను చూపించారు. 1. కచ్, 2. తాతిటెల్లా, 3. బారాహోతి, 4. కచ్చతీవు. ఈ కచ్చతీవు చిన్నది. జనస్థానం కాదు. అయినా దీనికి సంబంధించి కొన్ని చిక్కులు వున్నాయి. అందుచేత ఈ కచ్చతీవును యీ ప్రకరణంలో చెప్పడం నిజంగా దురదృష్టం అనిపిస్తుంది. శ్రీ లిమాయే యీ "స్టంటు"ల వెనుక వున్న ప్రేరణల విషయాలు సింహళీయులకు తెలియకపోవచ్చు. అందువల్ల వారు యీ "స్టంటు"కు విపరీతార్థ కల్పన చేసుకొని, తమ్ము ఏనేనా చేయాలని భారతీయులు యత్నం చేస్తున్నారని అనుకోవచ్చు. ఆ ప్రాంతం భారతదేశం యొక్క యోగక్షేమాల సంగతిని గురించి ఏమన్నా ఆలోచించారా అని. అందుచేతనే ప్రశ్నించవలసి వస్తున్నది.

బాధ్యతతో వ్యవహరించడం అన్నది అసలు ఈ పార్టీ పద్ధతి కాదు. ఇటువంటి పద్ధతితో భారతదేశపు రాజకీయాలలో తనకు ఒక స్థానాన్ని సంపాదన చేసుకోవాలని ఈ పార్టీ చూస్తున్నది. కాంగ్రెస్ వారేమో మధ్యే మార్గాన్ని అక్రమించుకు కూర్చున్నారు. ప్రజాసోషలిస్టుల అవస్థ చూస్తే ఆ మధ్యమ మార్గం పద్ధతులను అటూ ఇటూగా అనుసరించినందువల్ల ఫలితం లేదని వారికి అర్థం అయినట్లు కన్పిస్తూ వుంది. ఇక వామపక్షం అంటూ వున్నదంటే దానిని వివిధ రంగుల కమ్యూనిస్టులు ఏలుకుంటున్నారు. అక్కడ ఇక ఎవరికి ఎడములేదు. కొంత కాలం పాటు శ్రీ మధులిమాయే వంటి సంయుక్తసోషలిస్టు నాయకులు కొందరు కమ్యూనిస్టుల దేశాంతర విదేయతా స్థితిని గురించి ప్రచారం చేశారు. వారిని అట్లా అప్రతిష్ఠంపాలు చేయడానికి ప్రయత్నించారు. కాని ఆ ఆట సాగలేదు. చివరికి ఈ సంయుక్త సోషలిస్టు పార్టీ అతివాద కమ్యూనిస్టులకు దగ్గరి బంధువు కావడానికి దిగబడింది. క్రిందటి జనరల్ ఎన్నికల సందర్భంలో ఈ పార్టీ మద్రాసులోనేమి, బెంగాలులోనేమి యీ అతివాదకమ్యూనిస్టులతో బిగించుకున్న నేస్తపు పద్ధతే ఇందుకు ఉదాహరణం.

కాంగ్రెస్‌కు కుడిగా వుండి పనులుదాసూ అంటే అటువైపున గూడా ఈ పార్టీకి ఎడము కన్పించని స్థితి ఏర్పడిపోయింది. అటుగేసి పళ్ళుదానున్నా, అచ్చట ఈ పార్టీకి చోటు దొరికే స్థితిలేదు. అస్తులు వున్న వారిని స్వతంత్రపార్టీ ఆకర్షించేస్తున్నది. హిందువుల ఆకాంక్షలపై జనసంఘం పని చేస్తున్నది. ఈ పరిస్థితి ఇట్లా వుండటం కనిపెట్టి ఈ పార్టీ తన మార్గాన్ని కొంత ఉగ్ర పద్ధతుల మీద, కొంత అసందర్భం మీద కట్టుకోడానికి తలపడింది.

హిందీ వ్యవహారంలో ఈ పార్టీ పద్ధతిని చూడండి. అప్పటికే ఈ హిందీ సమస్య జనసంఘం సొత్తు అయిపోయింది. అప్పుడు ఈ పార్టీ ఏమి చేయాలి! జనసంఘం కంటే కంటం పెద్దది చేసి, సమస్థితి లేని పద్ధతిని అవలంబించింది. ఇది జరిగిన వేళకు జనసంఘం హిందీ విషయంలో తమ పద్ధతిని మెత్తబరుచుకొనేస్థితిలోనికివచ్చారు. దక్షిణాదివారిని కట్టుకోడానికి వారు ఆ పని ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లో సంయుక్తసోషలిస్టు పార్టీ వారి హిందీ ఉద్యమం కొట్టవచ్చినట్లు కన్పిస్తూంది. అచ్చట జనసంఘం వారికి తీవ్ర పోటీ ఏర్పడింది. దానితో పోలిస్తే బీహారు—అస్సాము ఎస్. ఎస్. పి. నడిపిస్తున్న ప్రభుత్వం చేత పరిపాలించబడుతున్నది—శాంత స్వర్గంగా కన్పించింది.

కులాల విషయంలో సంయుక్తసోషలిస్టు పార్టీ పద్ధతి చూడండి. వెనకబడిన తరగతులవారు వున్నారంటే, వారికి మంచి చెయ్యవలసిందే. ఈ మంచి వారికి జరగాలని అందరూ చెబుతూనే వున్నారు. అందువల్ల సంయుక్త సోషలిస్టుపార్టి వారంటే కొంత మెరుగా కన్పించాలని, ఉద్యోగాలలోను, రాజకీయమైన పదవులలోను ఆ వెనకబడి వున్న వారికి 60 శాతం వాటాను వాగ్దానం చేసింది. సవర్ణులలో జనసంఘానికి బలం వుంది. క్రింది తరగతులలో బలం అంతా కమ్యూనిస్టులది. అందువల్ల ఈ రకమైన ఎత్తులో అటు వారిని, ఇటు వీరిని దెబ్బకొట్టి, కొంతలో బలం పుంజుకోవడమే యీ సంయుక్తసోషలిస్టు పార్టీ వూహించి వుంటుంది. అయితే ఇచ్చట కమ్యూనిస్టులు వున్నారంటే, వారు ఈ వెనకబడి వుండటం అన్న దానిని వర్గ దృష్టితో పరిశీలిస్తారు తప్ప, కులం దృష్టితో చూడరు. అందువల్ల ఇచ్చట కుల ప్రసక్తి మూలంగా క్రింది తరగతులలో కొంత ప్రాబల్యాన్ని సంపాయించడానికి ఎస్. ఎస్. పి. వారి అస్కారం ఏర్పడింది.

అంతేకాదు. విద్యార్థులలో అశాంతి నుంచి గూడా కొంత ప్రాణం పోసుకోవచ్చునని సంయుక్త సోషలిస్టుపార్టీ ఉపాయచింతకులు ఆలోచించారు. ఆ ఆలోచన సరియైనదా అలోచన కూడాదను. అయితే ఇచ్చట కూడా కమ్యూనిస్టుల ప్రాబల్యం అధికంగా వుంది. వాళ్ళు ఒక మనస్సు పెట్టుకు యీ విద్యార్థులలోనుండా పని చేస్తూ వస్తున్నారు. ఆ సమూహాం జోరబడాలని ఎస్. ఎస్. పి. సన్నహాసం చేసుకొని, తన ఎన్నికల ప్రణాళికల పరీక్షలలో ఎక్కువ మంది ప్యాసయ్యేట్లు చూస్తానని వాగ్దానం చేసి వూరుకుంది.

ఇన్ని సంగతులు ఈ పార్టీని గురించి ఇట్లావున్నా, ఈ పార్టీ క్రిందటి జనరల్ ఎన్నికలకు ముందు ఒక్క మహా విషయాన్ని చాలా కరెక్టుగా సూచిస్తుంది. అందుకు వారికి కితాబు ఇవ్వక తప్పదు. వారు పసిగట్టిన విషయం ఇది. ఆ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అంటే జనం విరుగులు అయిపోయున్నారు. వారికి కాంగ్రెస్ అంటే మోజు తగ్గిపోతోంది. ఈ సంగతిని నిక్కచ్చిగా పసిగట్టడం గొప్ప విషయమే అని చెప్పాలి. అప్పుడు డా. లోహియా— కాంగ్రెసుకు వ్యతిరేకంగా అంతా కలుద్దాం— అన్న నినాదాన్ని ఇచ్చారు. ఆ నినాదం అప్పటి పరిస్థితికి అతికినట్లు పట్టింది. సంయుక్త సోషలిస్టు పార్టీకి ఎన్నికల్లో ప్రాధాన్యం సంభవించింది. దేశంలోని 16 రాష్ట్రాలలోను 10 రాష్ట్రాలలో ఆ పార్టీ రాష్ట్ర నేతలో పడింది. వారి వోటు బలం పెరిగింది. బీహారులో రెండవ పెద్ద పార్టీగా, ఉత్తర ప్రదేశ్‌లో మూడవ పెద్ద పార్టీగా సంయుక్త సోషలిస్టు పార్టీ రూపు కట్టింది.

ఇచ్చట ఈ సంయుక్త సోషలిస్టు పార్టీ చూడలేకపోయిన విషయం ఒక్కటే వుంది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పడిన వోటంతా, ఆ కాంగ్రెస్ మీద ఆగ్రహంతో కూడిన నిరసన వంటిదేగాని, మరొక్కటి కాదు. ఆ కోపం తగ్గగానే, ఆ నిరసన గూడా లగ్గిపోతుంది. ఈ తగ్గడం లగ్గింది. అంతా అనుకున్నదానికంటే కూడా ఎంతో తొందరగా తగ్గింది. ఇందుకు కారణం కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడి నానాపార్టీల కూడికలలోని తగాదాలూను, అంతః కల్హాలూను. ఇట్లా కాంగ్రెస్ అంటే ఏర్పడిన నిరసన ఇంత తొందరగా లగ్గిపోడానికి ఎక్కువ బాధ్యత సంయుక్త సోషలిస్టు పార్టీదే అని అనిపిస్తుంది. ఆ కట్టుకున్న కూడికలు ఇంకా సరిగ్గా పని చేయడం ప్రారంభం అయ్యీ కాకముందే, ఈ సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకత్వం లేనిగొప్పలు పోవడం మొదలు పెట్టింది. ప్రజల వున్నన అంతా తనదగ్గరే వున్నట్లు వ్యవహరించడం మొదలు పెట్టింది.

కార్యక్రమాలను గురించి, విద్యా పద్ధతులను గురించి ఈ సంయుక్త సోషలిస్టు పార్టీ పద్ధ ఆమ్రల సంగతి చెప్పాలంటే, ఎవరికైనా విసుగుపుడుతుంది. ఇన్నీ ఇచ్చ పుంటూ వుండగా డా. లోహియా చనిపోలేదు. అప్పుడు తలకట్టులో తలకట్టుకోసం పోరాటం ప్రారంభం అయింది. చెప్పడానికి అయితే ఈ పార్టీ అధ్యక్షులు, అధినేత శ్రీ ఎస్. ఎం. జోషి. కాని తలకట్టు స్థానం కోసం శ్రీ రాజనారాయన్, శ్రీ లిమాయేలు పెనుగులాడు తున్నారన్నది రహస్యం ఏమీ కాదు, వట్టి బహిరంగ విషయం. శ్రీ రాజనారాయన్ వున్నారంటే, ఆయన హిందీ మాట్లాడే రాష్ట్రాలకు చెందినవాడు. అదే సంయుక్త సోషలిస్టు పార్టీకి మూల బలస్థానం. ఇది ఆయనకు కలిసి వస్తున్నది. ఈ కలిసి రావడం సంగతి ఏమీ చూస్తామన్న విధంగా శ్రీ లిమాయే హిందీ అంటే ఉన్మాదంతో అతి హిందీవాదిగా వుంటున్నారు. పార్లమెంటులో శ్రీ రాజనారాయన్ ప్రదర్శించిన పద్ధతితో సాటి చేయడం శ్రీ లిమాయేకు సాధ్యం కావడం లేదు. అందుచేత అన్యాయ వ్యతిరేక దోరణితో కొట్టుకు పడవస్తున్న పద్ధతితో సద్దారు. ఆస్సాం ప్రుథక్వ్యవస్థీకరణాన్ని గురించి, కచ్ వ్యవహారాన్ని సంబంధించి చర్చలకు రమ్మని ప్రధాన మంత్రి అంటే, శ్రీ లిమాయే తిరస్కరించడంతో యీ అన్యాయ వ్యతిరేక దోరణే కన్పిస్తున్నదని తోస్తుంది.

తలకట్టుకోసం పైన పోరాటం ఆరంభం కాగానే, క్రింద ముటా తగాదాలకు ప్రోత్సాహం లభిస్తూ వస్తున్నది. శ్రీ జోషి సమస్థితి కోసం విశ్వ ప్రయత్నం చేస్తూవున్న మాట నిజమే. కాని బీహారు పార్టీ సమావేశం జరిగినప్పుడు నానా గందరగోళం జరిగిందని పత్రికల్లో వార్తలు వచ్చాయి. శ్రీ కార్పూరీ ఠాకూర్ ఎంతో మెత్తని మనిషి. ఆయనకు యంగ్‌టర్క్ శ్రీ భోలాప్రసాద్‌సింగ్‌కు పెద్ద తగాదా అయిందని చెప్పుకున్నారు. పశ్చిమ బెంగాలులో కూడా ఇంతే. అచ్చట బంకూరాలో జరిగిన సమావేశంలో ఒక గ్రూపు, ఇంకో గ్రూపును పార్టీ పదవులలోంచి కొట్టివేసింది.

యు. పి. లో ఈ పార్టీ శాసన సభ్యులు 44 మంది. వారిలో 18 మంది పార్టీ ఆదేశాలను తిరస్కరించి కొన్ని వారాలక్రిందట జరిగిన రాజ్యసభ ఎన్నికలలో ఆ పార్టీ అభ్యర్థికి వోటు చేయడం మానివేశారు. ఎదురు తిరిగిన వర్గం నాయకుణ్ణి స్థానిక పార్టీ లోంచి బహిష్కరిస్తామని బెదిరించారు. కాని జాతీయ కార్యవర్గం ఈ వ్యవహారంలో కాళ్ళు ఈడ్చుకుంటూ నడుస్తున్నది. ఇందుకు ఒక కారణం చెబుతున్నారు. ఆ తిరుగుబాటు నాయకుడంటే శ్రీ లిమాయేకు కొంత సానుభూతి వున్నదట.

కేరళలో సంయుక్త సోషలిస్టు పార్టీలో తగాదా వచ్చింది. అది తాడు తెగేదాకా పోయిందనే చెప్పారు. మహారాష్ట్రలో జార్జి ఫెర్నాండెజుకు కాంగ్రెసేతర తత్వంతో పూర్తి పాట్లు కుదరడం లేదు. శివసేనతో సాత్తుకోసం ఆయన తాపత్రయ పడుతున్నాడు. మరి ఆ శివసేనకు ఈయన అంటే పెద్దగా గిట్టుతోందా అంటే అది కన్పించదు. వారికి ఈయన "దక్షిణాదివాడు."

సంయుక్త సోషలిస్టు పార్టి సంగతి మందర్భాలను పరిశీలిస్తున్నవారికందరికి ఒక్కటే మాత్రం స్పష్టంగాకన్పిస్తున్నది. ఈ పార్టీలో అధికార సమకారం ఎక్కువైపోయింది. మంత్రి పదవుల విషయంలో కాకపోయినా శాసనసభా సభ్యత్వం పట్ల మోజు వీరిలో అధికం అయినట్లు అంతా చూడగల్గుతున్నారు. దీనిని కనిపెట్టే, ఈ పార్టీ గూడా ఒక రాజకీయ పథకాన్ని తయారు చేసుకున్నట్లు తోస్తుంది. కచ్ సత్యాగ్రహంకోసం రాజీనామాలు ఈ అర్థంతోనే వీరిలో జన్మ ఎత్తాయి అంటున్నారు. కాని అది పని చెయ్యలేదు. ఎదురు కొట్టింది. కేరళ బృందం రాజీనామా చేసింది. మరికొందరు సుందర నిరసనలు తెలియజేశారు. ఏమైనా, ఈ పార్టీ జాతీయ కార్యవర్గం ఇటువంటి పథకాన్ని గూర్చి ఆలోచించిన కొద్దిరోజుల్లోనే, సుంద్రంగా తిరిగి, బీహారు పార్టీని శ్రీ భోలాప్రసాద్‌శాస్త్రి మంత్రివర్గం చేర నందుకు అనుమతించింది. సార్థత్తు శ్రీ లిమాయే ఈ ఎత్తుకు ఆమోద ముద్ర వేశారు. శ్రీ రాజనారాయన్ వ్యతిరేకించారంటారు.

సంయుక్త సోషలిస్టు పార్టీలో జరుగుతున్న సంగతులను చూచి కొందరు డా. లోహియా సృష్టించిన ఈ సృష్టి ఏమైపోతోంది అని ఆశ్చర్యం చెందుతున్నారు. ఈ పార్టీ ఏమైపోవడం అనే విషయాన్ని మార్చి ఇప్పుడిప్పుడే ఏమి చెప్పడం గాని కష్టం. ఈ పార్టీలో చెలరేగుతున్న ముటా తగాదాలు సద్దుమణిగి పోవచ్చు. కాంగ్రెస్‌లో నాయకులు లాగానే, సంయుక్త సోషలిస్టు పార్టీలో గూడా నాయకులు సమిష్టి చింతనతో పని చేయవలసిన అవసరం వుంది. పార్టీ అస్తిత్వం కోసం, వారి అస్తిత్వంకోసం ఇది ముఖ్యం. ఇంకో విషయం ఏమంటే, ఈ పార్టీలో కార్యకర్తలు గట్టిగా పని చేస్తున్నారు. తమ మాట చెల్లే పద్ధతి చూసుకుంటున్నారు. అందువల్ల నాయకులకు తమ స్వంత గొప్పతనాలు ముఖ్యమా, పార్టీ భవిష్యత్తు ప్రధానమా అన్న సమస్యను తెల్సుకోనలసిన స్థితిలో పడిపోయినవారైనారు.

ఇప్పుడు ఈ పార్టి నాయకులలో— సమీపం కొందరు— వ్యర్థమైన ఉద్గవాదాలను వదిలిపెట్టి, నిర్మాణాత్మకమైన, సమయోచితమైన నిర్ధారణాలను గురించి ఆలోచిస్తున్న స్థితి గోచరిస్తున్నది. తూర్పు ప్రాంతం వ్యవహారాలను గురించి ఈ మధ్య శ్రీ ఎస్. ఎం. జోషి చేసివున్న ఆలోచనాత్మకమైన ప్రకటనను ఈ సందర్భంలో గమనించవలసి వుంది. నాగా విద్రోహుల తలలు పట్టాలని, మామూలు ఎస్. ఎస్. పి. దోరణిలో పడకుండా, రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కువ స్వయంపాలనాధికారాన్ని ఇవ్వడం ద్వారా అచ్చట రాజకీయమైన పరిష్కారాన్ని సాధించాలని ఆయన అంటున్నారు. అస్సాం పునర్వ్యవస్థీకరణం విషయంలో గూడా ఆయన వైఖరి ఇట్లానే నిర్మాణాత్మకంగా వుంది.

ఎస్. ఎస్. పి. నాయకత్వంలో బీహార్ నాయకులు ఎప్పుడూగూడా యు. పి. వారి కన్నా సమస్థితిలో, బాధ్యతతో ఆలోచించే పద్ధతిలో వుండటం గోచరిస్తుంది. బీహార్‌లో నిర్వాణమంత్రిగా పని చేసినప్పుడు శ్రీ కర్పూరీ ఠాకూర్ ఇంగ్లీషు భాష విషయంలో పిడివాద రహితమైన పద్ధతిని అవలంబించారు. "ఇంగ్లీషును నేను ఎచ్చిన విషయం చేయదలుచుకున్నాను. ఎందుచేతనంటే ప్రమాణాలు బాగా వుండాలన్నది నా అభిప్రాయం" అని ఆయన ఈ రచయితకు చెప్పివున్నారు. అదేవిధంగా పోలీసుశాఖా మంత్రిగా శ్రీ రామానంద తివారీ గూడా శాంతిభద్రతలను కాపాడ్డంలో చక్కగా పనిచేశారు. ఎటునుంచి వచ్చినా పిచ్చి వేషాలను ఆయన సహించలేదు.

ఇటువంటివారు సంయుక్త సోషలిస్టు పార్టిని రక్షించడానికి సమర్థులు. అట్లా బాగుపడితే ఈ పార్టి దేశం యొక్క రాజకీయ అభ్యుదయానికి రూపాందించడంలో రక్షకు తాను విశ్వసించగల్గుతుంది. ఎస్. ఎస్. పి. లో దోషాలు ఎన్నో వున్నాయి. అయినా ప్రజలలోవున్న అభ్యుదయకు దీప్తి నెల్కొనడంలో ఈ పార్టి చేయగల్గింది, చేయవలసింది చాలా వుంది. ముఖ్యంగా రాజకీయంగా ఇంకా వెనకబడివున్న హిందీ రాష్ట్రాలలో ఈ పార్టి ఇంకా ప్రయోజనకరంగా పని చేయగల స్థితిలో వుంది.

(— స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

దిలీప్ ముఖర్జీ

దినఫలం

నూతన వ్యవహారాలకు: జూన్ 27 గురువారం— మంచిది. 28 శుక్రవారం—మంచిది.

ప్రయాణాలకు: జూన్ 27 గురువారం—తిథి మంచిది. నక్షత్ర

రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు కేంద్ర కార్యాలయం బసవం 'విద్యుత్ సౌధ'కు ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ యీ నెల 24 న ప్రారంభోత్సవం జరిపారు.

మధ్యప్రదేశ్‌లో రాజకీయాలు

నిజలింగప్పతో ముఖ్యమంత్రి చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 25: మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌నుండి వీడిపోయిన వారు తిరిగి కాంగ్రెస్‌లో చేరటంపై అధిష్ఠానవర్గం అభిప్రాయం ఎలా ఉన్నదో తెలుసుకొనటానికి గత ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణసింగ్ కాంగ్రెస్ అధ్యక్షునితో సమావేశం జరిపినట్లు కాంగ్రెస్ వర్గాల వారు యిచ్చిన సమాచారం తెల్పుతున్నారు.

ఈ సమావేశానికి రాజకీయాలతో సంబంధం లేదని ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ సింగ్, గ్వాలియర్ రాజమాత స్పష్టంగా ప్రకటించినప్పటికీ కాంగ్రెస్ వర్గాల వారు మాత్రం పై విధంగానే భావిస్తున్నారు.

రాజమాతతో నిన్న చర్చలు జరిపిన వెంటనే ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలో కాంగ్రెస్ అధ్యక్షుడితో జరిపిన సమావేశం కేవలం లాంఛనప్రాయమే తప్పించి మరేమీ కాదని శ్రీ జవాన్ స్పష్టంగా శ్రీ నిజలింగప్పతో జరిపిన సమావేశం విషయం పేర్కొనలేదని కాంగ్రెస్ వర్గాలవారు విస్మరిస్తున్నారు. ఈ రెండవ సమావేశంలో శ్రీ జవాన్ కూడా పాల్గొన్న విషయం వీరు ప్రత్యేకంగా చెబుతున్నారు.

ముగ్గురు నాయకులు శ్రీ (సిండిగంగు) శ్రీ జవాన్ శ్రీ గోవిందనారాయణసింగ్) లు 40 నిముషాలపాటు సమావేశం జరిపారు. సమావేశం అనంతరం శ్రీ నిజలింగప్ప విలేఖరులతో ప్రసంగిస్తూ జాతీయ సమావేశ తేదీన పార్లమెంటరీ బోర్డు మధ్యప్రదేశ్ స్థితిపై ఒక నిర్ణయం చేయగలదని పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్ సమస్యను యిది నిర్ణయం ప్రకటించేవరకు కాంగ్రెస్ కేంద్రనాయకులు, తటస్థులు అని పేరు పడిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి లేదా వ్యక్తిగతాన్ని రద్దుచేయగానే వుంచాలని నిర్ణయించారని తెలుస్తున్నది.

శ్రీ సింగ్, ఆయన మద్దతుదారులు తిరిగి కాంగ్రెస్‌లో చేరాలని భావిస్తున్నట్లుగా వచ్చిన వార్తలు కేవలం సమాధానాలు మాత్రమే రాష్ట్ర మంత్రులు శ్రీ గ్రజలాల్‌సింగ్, శ్రీ గోపాల్ శరణసింగ్‌లు ప్రకటించినట్లుగా 11 నెలల పాటు అధికారంలో గల సంయుక్త విధాయక్ దళ్ మంత్రివర్గం రద్దుచేసి ముఖ్యమంత్రిని బాగా చేయాలని పట్టుబట్టి ఆయన నన్ని హింసపెట్టినవారు పేర్కొన్నారు.

నరులు ఇద్దరు రేకలయినా పేర్చుదారులు తిరిగి కాంగ్రెస్‌లో చేరవలసి వస్తే దానివలన యువ సమస్యలు తలయెత్తగలవు. వీటిలో ఒకటి నాయకత్వ సమస్య.

పేర్చుదారులు ఎన్నికలలో పార్టీ టికెట్లు యివ్వటాన్ని అధిష్ఠానవర్గం నిర్ణయం పట్ల హర్యానా మధ్యంతర ఎన్నికలలో పార్టీకి మంచి ఫలితాలే కనిపించాయి. అంటే పశ్చిమబెంగాల్‌లోనూ, ఉత్తర ప్రదేశ్‌లోనూ బిహార్‌లోనూ జరుగనున్న మధ్యంతర ఎన్నికలు పార్టీని యిరుకున పెట్టాయి.

నాయకత్వ సమస్య

పేర్చుదారులు తిరిగి పార్టీలోచేరుకొంటే మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌పార్టీ నాయకత్వ సమస్యగా రేగుతూనే వున్నది. శ్రీ డి. పి. మిశ్రా స్థానంలో పార్టీ నాయకుడుగా ఎన్నికైన శ్రీ శ్యామచరణశుక్ల, తిరుగుబాటుదారులు కూడా చేరితే పార్టీని అదుపు చేయగల స్థితిలో వుండజాలరని కాంగ్రెస్‌వారులో ఒక వర్గంవారు గట్టిగా భావిస్తున్నారు. కాగా, శ్రీ డి. పి. మిశ్రాపై కొందరు పార్టీనుండి బహిష్కరించారని శ్రీ మిశ్రా తిరిగి నాయకుడుగా ఎన్నికకావటం లుక్షణం రేపని తెలుస్తున్నది.

పేర్చుదారులు తిరిగి కాంగ్రెస్‌లో చేరటాన్ని రాయి గట్టిగా వ్యతిరేకించగలమని యిదివరకు శ్రీ మిశ్రా స్పష్టం చేసి వున్నారు.

ఈ అంశాల దృష్ట్యా మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌లో అందరికీ ఆమోదయోగ్యమైన నాయకుడిని వెతకవలసివుంటుంది.

మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్‌దళ్ పరిస్థితి స్వకుండగా రేపు విషయం శీఘ్రంలో అందరికీ తెలుసు. కాగా ఏడుమంది కాంగ్రెసులో తిరిగి చేరుదామా? అనుచ్చుకుతున్నారనేవే యిప్పటి వార్తలు.

కాంగ్రెస్‌నుండి వీడిపోయి సమదులో శ్రీ సింగ్‌కు అనుకూల వర్గంతో తిరిగి కాంగ్రెస్‌లో చేరి సమదులో అడుగుపెట్టి అనుసరించగలరనే నమ్మకం లేదు.

పేర్చుదారులను చేర్చుకొనటానికి శుక్లా సుముఖత

నేడు ఢిల్లీ చేరుకున్న శ్రీ శ్యామచరణ్ శుక్ల దేశ వ్యవహారాలమంత్రి శ్రీ జవాన్‌ను కలుసుకుని రాష్ట్రరాజకీయ పరిస్థితిని గురించి వివరించారు.

శాసనసభా పక్షం తమను ఏకగ్రీవంగా బలపరుస్తున్నది కాబట్టి, ఎటువంటి షరతులు లేకుండా పేర్చుదారులను తిరిగి కాంగ్రెస్‌లో కలుపుకొనవచ్చునని శ్రీ శ్యామచరణ్‌శుక్ల కాంగ్రెస్ అధ్యక్షుడితోను, దేశీయాంగమంత్రితోను, చెప్పినట్లు తెలుస్తున్నది.

లోక్ సేవక్ సంఘ్ సమావేశం

మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్‌దళ్‌లోని పెద్ద పార్టీ లోక్‌సేవక్‌దళ్ సమావేశం జూలై నాలుగవ తేదీన జరుగనుందని మధ్యప్రదేశ్‌లోని సీనియర్‌మంత్రి శ్రీ బిజలాల్ వర్మ నేడిచ్చట ప్రకటించారు.

సంయుక్త విధాయక్‌దళ్ ప్రభుత్వం విషయమై సభ్యులలో వ్యాపించిన వదంతులను తొలగించటానికే యీ సమావేశం ఏర్పాటు చేయబడినట్లు ముఖ్యమంత్రి శ్రీ సింగ్‌ను కలుసుకొనటానికై ఢిల్లీ వచ్చిన శ్రీ వర్మ పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణసింగ్ నేటి ఉదయం రైలులో భోపాల్ బయలుదేరారు. శ్రీ వర్మ రేపు బయలుదేరి వెడతారు.

తెంయర్‌బలుగా ఢిల్లీలోనే వున్న సంయుక్త విధాయక్‌దళ్‌నాయకులు గ్వాలియర్ రాజమాత కూడా రేపు గ్వాలియర్‌కు బయలుదేరుతారు.

జూలై ఆరవ తేదీన జరుగనున్న విధాయక్‌దళ్ సమావేశం సంఘం సమావేశంగా పిలవబడుతుంది. ముఖ్యమంత్రి అంగీకరించిన సమస్యలు రాజమాత సన్నిహిత వర్గాలవారా తెలుస్తున్నది. పోయిన సారి జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొనకపోవటంలో ప్రభుత్వం ఇవిరస్యం పై పూర్వగానాలు బయలుదేరాయి.

బీహార్‌లో కాంగ్రెస్‌కు ఆహ్వానం

(1 వ పేజీ తరువాయి)

అధ్యక్షుడు ఉభయులూ ప్రస్తుతం ఢిల్లీలో లేరు.

"అంతేకాక, జూన్ 30వ తేదికి రోజుగా నేను ప్రభుత్వాన్ని ఏర్పరచడం కష్టమవుతుంది. గవర్నర్ తనమన్ను ఒప్పందులు కూడా నాకు వివరించారు. అధ్యక్షరంగావున్న అప్రూవియేషన్‌బిల్లును దృష్టిలో పెట్టుకుని మొత్తం పరిస్థితిని తిరిగి పరిశీలించవలసిందిగా గవర్నర్ నన్ను కోరారు. భోలాపాశ్వాన్‌శాస్త్రి రాజీనామా ఫలితంగా సంభవమైన కొత్త పరిస్థితి ప్రభుత్వం ఏర్పాటుచేసే పద్ధతిలో ప్రతిష్టంభనకు దారితీసింది. రాష్ట్రపతి పాలనను, తద్వారా మధ్యంతర ఎన్నికలను ఆహ్వానించే దృష్టితో కొత్తపరిస్థితి సృష్టించబడింది."

కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే విషయమై ఏ సంగతీ నేటి సాయంత్రం అయిదు గంటలకు తాను గవర్నర్‌కు చెప్పవచ్చునని, జూన్ 30 వ తేదీకి లోపుగా మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయబడునని శ్రీ సిన్హా చెప్పారు.

శ్రీ సిన్హా అభ్యర్థనను గవర్నర్ ఆమోదించడం జరిగితే, అప్రూవియేషన్‌బిల్లును ఆర్డినెన్సుద్వారా సంతరించు చేయడానికి కీలుగా ఏర్పాటులను లోపంలేకుండా కావలసిన దస్తావేజులను పంపుతుంది. కాని ఆదివారం ప్రభుత్వం ఆర్డినెన్సు జారీచేయవలసిందిగా గవర్నర్‌కు బలపరుచు ఉత్తరంలో లేదని తెలుస్తున్నది. లంచుచేత ఎన్నికైన ఎమ్మెల్యేలు కాంగ్రెసుకు రాజీనామాకంగా సస్పెండ్ చేయడం అసాధ్యంగా కనిపిస్తున్నది.

శ్రీ డి. సి. కోఠారి

మద్రాసు, జూన్ 26: న్యూఢిల్లీకి జరిగిన భారత ఎరువుల సంఘం (దక్షిణప్రాంతం) మొదటి వార్షిక సమావేశంలో శ్రీ డి. పి. కోఠారి మేయర్‌గా ఎన్నికైనారు.

అంధ్ర బ్యాంకి కొత్త చెయిర్మన్ శ్రీ గోపాలరావు

నియామకం ప్రధాన కార్యాలయం సభ్యుల సమావేశం నిర్ణయం

విజయవాడ, జూన్ 26: శ్రీ కె. గోపాలరావుగారిని ఆంధ్రబ్యాంకు లిమిటెడ్ చెయిర్మన్‌గాను, ప్రధాన నిర్వాహకులుగాను నియమించడం నిన్నను మచిలీపట్నంలో జరిగిన బ్యాంకు సర్వసభ్య సమావేశంలో ఆమోదించబడింది.

శ్రీ గోపాలరావుగారు బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్ అగ్రనిర్వాహకులలో ఒకరుగా ఉన్నట్లే కాక, ఈనెల గడచిన 26 సంవత్సరాలుగా బరోడా బ్యాంకులో పనిచేశారు. ప్రధానంగా ఆయన చొరవ, కృషివల్లనే బరోడాబ్యాంకు 1945 తర్వాత దక్షిణభారతంలో తన వ్యాపారాన్ని విస్తరించుకొని పెక్కు శాఖలను స్థాపించుకొనగలిగింది. శ్రీ గోపాలరావుగారికి గల పరిజ్ఞానాలు పట్టు, చక్కని వ్యవహారశైలి ఆయన భావి అందరికీ తెలిసినట్లే. ఈనెల చొరవవల్లనే బరోడాబ్యాంకు 1958 లోగ గిండీ పారిశ్రామికవాడలో చిన్న పరిశ్రమదారులకు, సాంకేతిక నిపుణులకు పెద్దమొత్తాలు ఇచ్చింది.

శ్రీ గోపాలరావుగారు 'బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్ న్యూస్' పత్రికకు సంపాదకులుగాను పనిచేశారు.

ఈనెల బరోడాబ్యాంకులో చేరడానికి ముందు ఇండియన్‌బ్యాంకులో 13 సంవత్సరాలు పనిచేశారు. కాగా, ఈనెల మొత్తం 40 సంవత్సరాల బ్యాంకింగ్ అనుభవంతో ఆంధ్రబ్యాంకుకి వస్తున్నారు.

పారిశ్రామిక, వ్యవసాయిక ఆర్థిక విషయాలలో విస్తృత పరిజ్ఞానమూ, దక్షతలూగల తంతో విస్తృత సంబంధమూగల ఈ కొత్త చెయిర్మన్‌కు ఆంధ్రబ్యాంకు పురోగతి అభివృద్ధి చెందటం ఒక పద్ధతిలో జరగవలసి వుంటుంది అనేటి ఆయన వెల్లడించారు.

చిన్న రేవుల అభివృద్ధికి నాగార్జున సాగర్ కాలువ అధిక కేటాయింపు

కేంద్రమంత్రి వి. కె. ఆర్. వి. రావు సూచన

విశాఖపట్నం, జూన్ 26

నాగార్జున సాగర్ కాలువ పరిధిలో చిన్న రేవుల అభివృద్ధి స్వల్పకాలికం అధిక ప్రాధాన్యత ఇచ్చి, అధికంగా వనరులను కేటాయించాలని కేంద్ర రవాణా, పౌర విమానయాన వాణిజ్యమంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నేడు సూచించారు.

రాష్ట్రంలో చిన్నరేవుల సర్వతోముఖాభివృద్ధి పథకాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరగవలసి వుందని ఆయన అన్నారు. ఈ సమస్యలకు ప్రాధాన్యతను గుర్తించి రెండుమూడేండ్లక్రితం రూపొందించిన నాగార్జున సాగర్ కాలువ పరిధిలో చిన్నరేవుల అభివృద్ధి పథకాలు సమగ్రంగా పెద్దవిగా కనీసం 20 శాతానికైనా పెద్దవిగా కేటాయించాలని ఆయన అన్నారు. ఈ ముసాయిదాలో 20 కోట్ల రూపాయల రాష్ట్రవ్యయంతో చిన్నరేవులకు కేటాయించారని, కొత్త నాగార్జున సాగర్ ముసాయిదాలో ఈ పెద్దవిగా 24-25 కోట్ల మేరకు పెంచాలని ఆయన సూచించారు. కేంద్రంచే అధిక కేటాయింపులు సమస్త ఆమోదించబడినవో, రాష్ట్రప్రభుత్వాలు తమ రాష్ట్ర రవాణా పథకాలలో కేటాయింపులు చేయవలసివున్నదని ఆయన చెప్పారు.

కేంద్రీకృత పథకాలక్రింద చిన్నరేవుల అభివృద్ధి పథకాలు చేర్చాలన్న సాధారణ విధానాన్ని ప్రచురుద్ధరించాలనికూడా ఆయన కోరారు. ఈ సమస్య భవిష్యత్తులో మొత్తం కేంద్రీకృత పథకాలలో ముడిపడి వున్నదని, చిన్నరేవుల పథకాలలోనూ రాష్ట్రాలకు కేంద్రం సహాయం మొత్తం పద్ధతిని గురించి త్వరలో ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మూడవ ప్రణాళికలో ఆమోదించబడి, పూర్తిచేయబడని పథకాలను కేంద్రం సహాయం విస్తరించుటను గురించి కూడా ప్రణాళికా సంఘం అధ్యక్షుని ఏర్పాటులయే ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించబడగలదని ఆయన చెప్పారు.

కాలువలు, నదులద్వారా రవాణా అభివృద్ధిని గురించి ఆయన ప్రస్తావిస్తూ, విస్తారంగా నదులు రవాణా చేయడానికి అవకాశాలున్న ప్రాంతాలలో ప్రకృతిసిద్ధంగా దీనిఅభివృద్ధికి కేంద్రం, రాష్ట్రప్రభుత్వాలు పరిశీలించుకోవాలని ఆయన అన్నారు.

సరిగ్గా 15 సంవత్సరాల కాలంలో ఓడరేవుల అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా పెంచడానికిగాను ప్రతిరాష్ట్రంలో కాల్వలు, రహదారుల ద్వారా రవాణాశక్తిని సమగ్రంగా పరిశీలన జరపవలసి వుందని ఆయన చెప్పారు.

సాధ్యమయినంత త్వరలో నదీజలాలపై రవాణా సర్వీసులు ప్రారంభం కావడానికి వీలుగా సమర్థవంతమైన అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు జరపడానికి పథకాలు రూపొందించేందుకుగాను పార్లమెంటుసభ్యులు శ్రీ బి. ఘన్‌గౌడ అధ్యక్షతన అధికారులు, అధికారులలో సంఘాన్ని నియమించాలని తన మంత్రివర్గం నిర్ణయించిందని ఆయన వెల్లడించారు.

నదీజలాలపై రవాణా సర్వీసుల అభివృద్ధి అవకాశాల విషయంలో ఆయన ఫరక్కా బరాజి నిర్మాణం, భాగీరథినది అభివృద్ధివల్ల గంగానదిపై రవాణా అభివృద్ధికి సూచన అవకాశాలు కలగగలవని, వీటివల్ల గంగానది, భాగీరథి నదీజలాల సంగమం సాధ్యపడగలదని, అలహాబాద్ నుంచి బంగాళాఖాతంవరకు నదీ జలాలపై రవాణా సర్వీసుల నిర్మాణము అవకాశం కలుగుతుందని ఆయన వివరించారు.

అదేవిధంగా అస్సాం, ఒరిస్సా, మద్రాసు, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కేరళలలో నదీ జలాలపై రవాణా సర్వీసులు అవకాశాలు కలవని కూడా ఆయన చెప్పారు.

ట్రివేండ్రంలో పూర్తి "బంద్"

రాష్ట్రప్రభుత్వ కార్యాలయాల మూసివేత నిరసనగా

ట్రివేండ్రం, జూన్ 26: రాష్ట్రప్రభుత్వం నడపలేని రెండు ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయమని ఆదేశాలు జారీ చేశారనుకు నిరసనగా ట్రివేండ్రం నగరం 'బంద్' చేయబడింది. నగరంలోని దుకాణాలు, పాఠశాలలు మూసివేయబడ్డాయి.

రాష్ట్రప్రభుత్వం పి. ఎస్. సి. కార్యాలయాన్ని, సోషియల్ సర్వీస్ కార్యాలయాన్ని యిప్పటి నుండి ఎర్నాకుళం, త్రివేండ్రంలకు మార్చివేయాలని నిర్ణయించింది.

గుంటూరులో ఎన్నికలు

నేడే పోలింగు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జూన్ 26: గుంటూరు పురపాలక ఎన్నికలకు పోలింగ్ రేపు జరుగుతుంది. 29 వార్డులనుంచి 35 మంది సభ్యులు ఎన్నిక కావలసివుంది.

ఈ పోలింగ్ సందర్భంలో నేడు, రేపు స్థానిక సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించింది.

ఈ ఎన్నికల సందర్భంలో పట్టణంలో శాంతి భద్రతలు కాపాడటానికి పోలీసు లధికారులు శ్రీ వి. ఎస్. రెడ్డి, టి. ఎస్. రామచంద్రరావు ఆధ్వర్యాన గట్టి బందోబస్తు జరిగింది. సభలు, పూరేగింపులు నిషేధించారు.

కొరిటిపాడులో నిన్న రాత్రి మరొక అల్లరి ప్రమాదం సంభవించింది.

తిమ్మారెడ్డి వహోదరుడైన ప్రకటన తిరిగి సభ్యుల విషయంపై ఉత్కంఠ

జర్నలిస్టుల సాక్ష్యాన్ని 29 న సభవారి సమక్షంలో ఉంచడానికి ముఖ్యమంత్రి సమ్మతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26: హరిజనులపై మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి చేసినట్లు పేర్కొనబడుతున్న వ్యాఖ్యానాలపై చర్చించడానికి సభాపతి అనుమతి కోసం రాష్ట్రశాసన సభలో నేడు ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నించి విఫలురయినారు.

శ్రీయుతులు తరిమెల నాగిరెడ్డి, రుద్రరాజు సత్యనారాయణరాజు, సి.హెచ్. రాజేశ్వరరావు, కె. గోవిందరావు, టి. వి. రమణయ్య తదితరులు సంబంధిత వాయిదా తీర్మానాలపై సభాపతి శ్రీ బి. ఏ. సుబ్బారెడ్డి ప్రకటనచేసే సమయం శ్రీ తిమ్మారెడ్డి వ్యవహారం మళ్లీ ప్రస్తావనకు వచ్చింది.

ముఖ్యమంత్రి నమోదు చేసిన జర్నలిస్టుల వాఙ్మూలాలను పరిశీలించిన తరువాత వాయిదా తీర్మానాలను అనుమతించే విషయమై తమ నిర్ణయాన్ని తెలియచేస్తామని సభాపతి ఒక గంట చర్చ తదుపరి అన్నారు.

సభ్యులకు సమాచారం తెలియడంకోసం జర్నలిస్టులు పేర్కొన్న అంశాల నకళ్ళ కొద్ది కాపీలను సభవారిముందు ఉంచవలసిందిగా ముఖ్యమంత్రిని సభాపతి కోరారు.

జూన్ 29 వ తేదీన ఉందుటారని ముఖ్యమంత్రి అన్నారు. సంఘటన జరిగిన తేదీ కేసుకు సంబంధించిన అంశాలు పొందుపరచనందున సభ్యులు అందజేసిన నోటీసులు సమగ్రంగా లేవని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఇది జరిగి చాలకాలమైందన్నారు. అందువల్ల వాటిని 63 వ నిబంధన కింద గాక 74 వ నిబంధన కింద అనుమతిస్తామన్నారు.

నోటీసులు అందజేసిన సభ్యులకు మంత్రిని దూషించాలన్న అభిప్రాయం లేకపోయినా హరిజనుల ప్రయోజనాల పరిరక్షణవిషయమై మాత్రమే ఆసక్తిలో ఉన్నారని సభాపతి అన్నారు. మంత్రి ఏమి అన్నది వ్యక్తిగతంగా తమకు తెలియనప్పుడు ఆ సమస్యను వారు లేవనెత్తడం ఉచితంగా లేదన్నారు.

కనీసం సమావారానికి ఆధారంగానైనా సభ్యులు పేర్కొనలేదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. అలాంటి సందర్భంలో శ్రీ తిమ్మారెడ్డి అన్నట్టు చెప్పబడే విమర్శలపై చర్చ ఆయన లేనందున ఖండిస్తున్నట్లు కాగలదని అన్నారు. వాస్తవాన్ని చూడకుండా అంధులుగా మనం ఉండరాదని వాస్తవపరిస్థితిని మనం అర్థం చేసుకోవాలని సభాపతి చెప్పారు.

ఈ వ్యవహారం పార్లమెంటులో కావలసినంత ఉద్రేకాన్ని రేకెత్తించింది. పత్రికా విలేఖరుల గోష్ఠికి హాజరయిన జర్నలిస్టుల సాక్ష్యాన్ని పరిశీలించిన తరువాత మంత్రి అలాంటి ప్రకటన చేయలేదన్న నిర్ణయానికి వచ్చారు.

మంత్రి ఒక ప్రకటన చేసినట్టు పేర్కొంటున్నట్లు దాని చెడు ప్రభావం ఒక కులంపై పడుతుంది. ఆనలు ఆయన అటువంటి విమర్శ చేశాడా అన్నది ప్రశ్న అని సభాపతి అన్నారు. ఎలాంటి ముందు నిర్ణయాలకు రాకుండా ప్రశాంతచిత్తంతో ఆ ప్రకటనలోని వాస్తవాన్ని గ్రహించడానికి మనం యత్నించాలన్నారు.

తిమ్మారెడ్డి, జరిపిన పత్రికా విలేఖరుల గోష్ఠికి హాజరయిన జర్నలిస్టులందరి సాక్ష్యాన్ని ముఖ్యమంత్రి సమోదు చేశారని సభాపతి చెప్పారు. సంతృప్తికరమని భావించడం వల్ల ముఖ్యమంత్రి ఎలాంటి అభిప్రాయం వ్యక్తపరచలేదు. ఆ సమయంపై చర్చను అనుమతించకపోవడం అభిప్రాయంలో వారు ఉన్నారు. జర్నలిస్టులు చెప్పిన అంశాల నకళ్ళు తమతో లేనందున తాము ఒక నిర్ణయానికి రాలేకపోయామన్నారు.

చేతి మూలమును ఆందోళన పరచిన సంఘటన జరిగిన శ్రీ పి. వి. జె. రావు (ఇం) అన్నారు. వ్యాఖ్యానం చేసినట్టు పేర్కొనబడే బాధ్యతగల మంత్రి ఇప్పుడు ఉన్నారు. అందువల్ల సభా మొదటినుండి ఇలా సభకు అవకాశం ఉండని అలాంటి అంశాలలో సభ్యులకు స్వయంగా విషయం తెలిసిఉండవలసిన అవసరం లేదు. అలా అయితే మనం కార్యక్రమాన్ని కొనసాగించలేము అని అన్నారు. సభ్యులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చడానికి అనుమతించవలసిందిగా సభాపతిని ఆయన కోరారు. దాని నిమ్మరించి లోపి

గుంటూరు జిల్లాలో 13 క్షల కిలోగ్రాముల పొగాకు నిల్వలు

మంత్రి తిమ్మారెడ్డివెల్లడి ఈఏడు పొగాకు ఉత్పత్తి ప్రాంతంలో 10 శాతం తగుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ జూన్ 26

గుంటూరు జిల్లాలో రైతులవద్ద 13 లక్షల కిలోగ్రాముల నాటుపొగాకు నిల్వగా ఉన్నదని ఇందులో మూడు లక్షల కిలోగ్రాముల పొగాకు వర్షాలవల్ల దెబ్బ తిన్నదని వ్యవసాయమంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రదేశ్ పెట్టిన సాధన తీర్మానంపై ఒక ప్రకటన చేస్తూ యీదు జిల్లా నిలువని పొగాకు ఆంధ్రప్రదేశ్‌నుంచి కొనుగోలు చేయమని జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ సంస్థను కేంద్రప్రభుత్వం ఆ టోలనే కోరిందని వ్యవసాయ మంత్రి అన్నారు.

పొగాకు నిల్వలు రైతులవద్ద పేరుకుపోయి నష్టం ఇలా సంవత్సరం పొగాకు ఉత్పత్తి సుమారు 10 శాతం రాష్ట్రంలో తగ్గిందని ఇలా జాతీయ సమస్యగా ప్రదేశం కేంద్రప్రభుత్వం కూడా రేపిందని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

అన్నిచోట్ల నిలవ ఉన్న పురుగుమందుల నిల్వలను ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నదని ఆయన అన్నారు.

అణ్వస్త్రరహిత దేశాల మహాసభ

న్యూఢిల్లీ, జూన్ 26: అణ్వస్త్ర సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అణ్వస్త్ర రహితదేశాల సమావేశపు నిబంధనలను ప్రకటించారు. పరిశీలకులు మరియు సంబంధించిన అధ్యక్షులందరికీ అణ్వస్త్రరహిత దేశాలతో రైతులు పుట్టకి రేగిన ఆహారాలు పెట్టడం. ఈ చర్చలు ఇచ్చే అవకాశం, పెట్టాలి జరుగుతాయి.

ఉథాంట్ నిన్న ఉదయం తన వ్యాసం, రాజీలు సంబంధార్థాలలో చైనాను ఈ సభను బహిష్కరించే సమస్యపై హెచ్చరించారు. అయితే కొరియాతో మళ్లీ చర్చలు.

భారత్‌కు 3½ కోట్ల పౌండ్ల బహుమతి

బ్రిటన్ వాగ్దానం

లండన్, జూన్ 25: 1968—69 సంవత్సరంలో భారత దేశానికి 3 కోట్ల 50 లక్షల పౌండ్ల బహుమతి సహాయం సంజూరు చేయటానికి బ్రిటన్ వాగ్దానం చేసినట్లు బ్రిటిష్ విదేశ వాణిజ్యమంత్రి రెజినాల్డ్ ప్రిటిస్ నేడు ప్రకటించారు.

1968—69 సంవత్సరంలో పాకిస్తానుకు 80 లక్షల పౌండ్ల బహుమతి సహాయాన్ని యివ్వబడినట్లు కూడా ఆయన చెప్పారు.

కామన్స్‌సభలో శ్రీ ప్రిటిస్ ఒక ప్రకటన చేస్తూ ఇదివరకటి బహుమతుల వలనే యీ బహుమతికి షరతు ఉండదని, మొదటి ఏడు సంవత్సరాలలా ఏమీ చెల్లించనక్కరలేదని పేర్కొన్నారు.

—:o:—

న్యూఢిల్లీ, జూన్ 25: టస్మానియా, లీఖుర్ విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వాలి మహమ్మద్ నిన్న అలీఘర్‌లో మరణించారు. ఈయన తమ ఆస్తి నంతటినీ అలీఘర్ విశ్వవిద్యాలయానికి యిచ్చివేశారు.

"హోమియోపతి"

తెలుగు మాస పత్రిక

హోమియోపతి వైద్య శాస్త్ర ప్రాశస్త్య పరిచయమునకై ప్రత్యేకముగా వెలువడుచున్నది.

* అందులో వ్యాధుల చికిత్సా విధానములు,
* ప్రత్యేక హోమియోపతి వైద్యుల రచనలు,

ఇంకా అనేక ఆసక్తికరమైన అంశములు వస్తువులు....

మరియు ప్రభుత్వ నోటిఫికేషనులు ప్రచురింపబడును

విద్యార్థులకు హోమియోపతి వైద్యులకు చాలా ఉపయోగపడేది.

సంవత్సర చందా : రూ 5/-

నమూనా కాపీకై 0-50 పైసల పోస్టేజి స్టాంపులు పంపండి.

ప్రచురణకర్తలు :

INDIAN INSTITUTE OF HOMOEOPATHS
6 Strangers Street,
MADRAS-1

వ్యవసాయదారులారా!



బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

వారు అందచేసే తక్కువ వడ్డీ అప్పుతో మంచి ఉపకరణములను కొనుక్కొని హెచ్చు పంటలను పండించుకోండి!

మీరు ప్రతి ఏడాది పంటలు బాగుగా పండాలను కోవడము సహజమే! కాని ఎందుకు పండించుకోలేక పోతున్నారు? బహుశా: మంచి ఉపకరణములు లేక కావచ్చును, లేక మీరు కొనుక్కొందుకు డబ్బు లేక కావచ్చును. అలా అయితే మీకు సహాయపడుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా ఒక క్రొత్త స్కీమును ప్రారంభించింది. వ్యవసాయదారులు ట్రాక్టర్లను, డ్రెయిన్లను లేక యితర వ్యవసాయ పనిముట్లు కొనుక్కొంటుకు తక్కువ రేటులో అప్పు యిస్తోంది. అప్పును మీరు తేలిక వాయిదాలలో కొన్ని ఏళ్లలో తీర్చుకోవచ్చును.

ఈ అప్పును పొందుటకు మీరు మీ దగ్గరలోనున్న బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచీకు వెంటనే సంప్రదించండి. ఆయన మీ అవసరమును తీర్చుటకు దారి చూపిస్తారు.

మీకు సదా సహాయపడుటకు అక్షయపాత్ర

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

(స్థాపితం 1908) రిజిస్టర్డ్ ఆఫీసు : బాంబే. బరోడా

మన దేశములో మరియు విదేశములలో 300 పైగా బ్రాంచీలు కలవు

Shilpi BOB 7/68 Tel

ఖండసారి * క్షయ
పంచదార * పచ్చిరసముతొట్లు
తయారుకు * సల్ఫిటేషన్ తొట్లు
కావలసిన * క్రిష్ణాజిల్లా వగైరా
యంత్రములు స్టాకువద్ద సిద్ధముగా నున్నవి
కొరమాండల్ ఇండస్ట్రీస్ (ప్రై) లిమిటెడ్,
నెం. 12, సుబ్బారావు అవిన్యూ, మద్రాసు-6.

డైరెక్టరేట్ ఆఫ్ అడ్వర్టైజింగ్
అండ్ విజువల్ పబ్లిసిటీ
(భారత ప్రభుత్వము)
"నేటి భారతదేశం"
అను వ్యాస రచన పోటీ
యందు పాల్గొన్న కళాశాల విద్యార్థులందరికి తమ కృతజ్ఞతల నర్పించుకుంటూ,
బహుమతులు పొందినవారికి
తమ శుభాభినందనలు తెలియజేయుచున్నారు.

మొదటి బహుమతి (రూ. 300)* — శ్రీ టి. గణేష్ బాబు, వచ్చయప్ప కళాశాల, మద్రాసు.
రెండవ బహుమతి (రూ. 200)* — శ్రీ పి. అయ్యప్పన్, గవర్నమెంటు కాలేజి (మెన్), కుంభకోణం.
మూడవ బహుమతి (రూ. 100)* — శ్రీ జి. మహాలింగం, వివేకానంద కాలేజి, మైలాపూరు, మద్రాసు-4.

* ఈ మొత్తంలో సగ భాగం ఇండియాపై వ్రాసిన పుస్తకములుగా ఇవ్వబడును

కన్సోలేషన్ బహుమతులు పది (ఒక్కొక్కటి రు. 25)

1. కుమారి సి. పి. దేవకుమారి, సీతాలక్ష్మి రామస్వామి కళాశాల, తిరువారూర్—2.
2. కుమారి జే. భాగ్యలక్ష్మి, ఎస్. ఇ. టి. ఉమెన్స్ కాలేజి, తేనాంపేట, మద్రాస్.
3. శ్రీ బి. సుబ్రమణియన్, మద్రాస్ లా కాలేజి లిల్బాక్, మద్రాస్.
4. శ్రీ ఎస్. జయరామన్, అగర్ చంద్ మన్మల్ థియర్ కాలేజి, మీనంబాకం, మద్రాస్-61.
5. వి సుబ్బయ్య, త్యాగరాజర్ కాలేజి, మధురై.
6. కుమారి ఆర్. గంగ, మద్రాస్ క్రిస్టియన్ కాలేజి, తాంబరమ్.
7. పి. రాజేంద్రన్, కందస్వామి కందర్స్ కాలేజి, వేలూరు (సేలం).
8. కుమారి కే వసంతకోకిలం, గవర్నమెంటు ఆర్ట్స్ కాలేజి ఫార్ ఉమెన్, నార్త్ మద్రాస్.
9. టి. ఎం. రంగనాథన్, లయోలా కాలేజి, మద్రాస్—34.
10. శ్రీ ఎం. శంకరనారాయణన్, వివేకానంద కాలేజి, మైలాపూరు, మద్రాస్-4.

బహుమతులు పొందిన విద్యార్థులకు ఆ విషయము వారి కాలేజి ప్రిన్సిపాల్ ద్వారా తెలియజేయబడును.

davp 68/157.

కొత్తగూడెం గనులనుండి రవాణా అయ్యే బొగ్గు చోరీ

1961 నుండి 1964 వాగన్లవరకు నష్టం: శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జూన్ 25— హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ విద్యుత్కేంద్రానికీ, విజయవాడ విద్యుత్కేంద్రానికీ కొత్తగూడెం రైల్వే వ్యాగన్లలో జరుగుతున్న బొగ్గు రవాణాలో 1961 నుండి యింతవరకు 194 వాగన్లు నష్టపోయినట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

నష్టపోయిన వాగన్ల విషయమై రైల్వే శాఖను నష్టపరిహారం చెల్లించమని కోరటం జరిగింది. తనకుచెందని వాగన్లలోని బొగ్గును విద్యుత్‌సంస్థ వాడిన దృష్ట్యా కొంతమేరకు నష్టపరిహారం సరిపెట్టబడింది. మిగిలిన మొత్తానికి యిప్పుడు రైల్వేశాఖతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి అని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

శ్రీ నాగిరెడ్డి భయపడుతున్నట్లుగా రైల్వే అధికారుల ప్రోత్సాహంతో యీ బొగ్గు దొంగతనాలు జరుగుతున్నవేమో తాము విచారించగలరని ముఖ్యమంత్రి సభవారికి హామీ యిచ్చారు.

స్వతంత్రపార్టీవారి రైతుల ప్రదర్శనం వాయిదా

విజయవాడ, జూన్ 26: హైదరాబాద్‌లో రేపు జరుగనున్న కిసాన్ యాత్రను అక్కడి మత సంబంధమైన యుటీవలి అల్లరుల దృష్ట్యా వాయిదా వేస్తూ కంకటపాలెంలో ఇటీవల జరిగిన సమావేశంలో తీర్మానించారు. కార్యావరణ సంఘం అధ్యక్షుడు శ్రీ జి.లచ్చన్న రైతుల ప్రదర్శన ఎప్పుడు జరిపేది నిర్ణయిస్తారని ప్రదేశ్ స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణతెలియచేస్తున్నారు. ఈ మార్పును స్వతంత్రపార్టీ కార్యకర్తలు గుర్తించి శ్రీ లచ్చన్ననిర్ణయించిన తేదీకి తిరిగి రైతుల భారీపత్తాన నమీకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

భారత్, రష్యా వాణిజ్య చర్చలు

ఉభయతారకం కాగల సూచన

మాస్కో, జూన్ 26: భారత్, రష్యాల మధ్య వాణిజ్య విస్తరణకు గల అవకాశాలను అన్వేషించడానికి భారత వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్, సోవియట్ విదేశ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ పటోలిచెవ్‌లు నిన్న ద్వితీయ ఘట్టం చర్చలు జరిపారు.

మొన్న వారి మొదటి ఘట్టం సంభాషణలు సుమారు రెండున్నర గంటలపాటు జరిగాయి.

వారి సంభాషణలు సుహృద్భావ పూర్వకంగా జరిగినవని రెండు ప్రతినిధివర్గాలకు సన్నిహితంగా ఉండే వర్గాలవారు తెలియజేశారు.

చర్చల ఫలితాలు ఉభయతారకంగా వుండగలవని తాము భావిస్తున్నామని భారతీయ ప్రతినిధివర్గ సభ్యులు పేర్కొన్నారు.

మెడికల్ ప్రాక్టీషనర్ల రిజిస్ట్రేషన్‌కు సమగ్ర బిల్లు

అసెంబ్లీ ఆమోదం: దేశీయ వైద్యానికి కూడా బిల్లును తేనున్నట్లు పి.వి. వెల్లడి

హైదరాబాద్, జూన్ 25: అర్హతలు లేని వైద్యులకు సమీన వైద్యంలో ప్రాక్టీసు చేయడాన్ని గుర్తించే ప్రశ్న లేదని నేడు శాసనసభలో ఆరోగ్యశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు.

రాష్ట్రంలో వైద్యమండలిని ఏర్పాటు చేసే బిల్లుపై నేడు గంటసేపు జరిగినచర్చకు మంత్రి జవాబు ఇస్తూ, ఆయుర్వేదం, యునాని, హోమియోపతి సహా దేశీయ వైద్యం ప్రాక్టీసును క్రమబద్ధం చేసే ప్రత్యేక బిల్లును ప్రతిపాదించనున్నట్లు తెలిపారు.

ఇప్పుడు ఏర్పాటు చేయబోయే మండలి వైద్యుల గుర్తింపును మాత్రమే కాకుండా వృత్తిబాధ్యతల నిర్వహణలో తప్పులు చేసే వారిని గురించి కూడా పరిశీలించగలదని చెప్పారు.

ఈ మండలికి సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేసే క్లాజును ఉపసంహరించాలన్న ప్రతిపక్షం సవరణను సభ ఆమోదించింది.

ఆయుర్వేద, యునానీలకు పీఠాలను నెలకొల్పడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం సమ్మతించినట్లు కూడా మంత్రి శ్రీ నరసింహారావు తెలిపారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆయుర్వేదం, యునానీపీఠాల ఏర్పాటు చేసే ప్రతిపాదనదృష్ట్యా కొన్ని మార్పులు చేయవలసి ఉన్నందున ఆయుర్వేద, యునాని వైద్యులు రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన బిల్లును శాసనసభ ప్రస్తుత సమావేశంలో తీసుకునే వీలు లేకుండా ఉన్నదని చెప్పారు.

ప్రాంతీయ సంఘం చేసిన మార్పులతో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్ల రిజిస్ట్రేషన్ బిల్లును శాసనసభ నేటి రాత్రి ఆమోదించింది.

రాష్ట్రంలోని సమీన వైద్యానికి సంబంధించిన వైద్యుల రిజిస్ట్రేషన్ శాసనాన్ని సవరించి, దీనిని సమగ్ర శాసనంగా చేయడానికి యీ బిల్లును ఉద్దేశించారు. 15 గురు సభ్యులలో ఆంధ్రప్రదేశ్ వైద్యమండలిని ఏర్పాటుచేయడానికికూడా యీ బిల్లు వీలు కల్పిస్తోంది.

—:o:—

మంత్రుల నివాసభత్యం శాసనసభ్యుల జీతాల పెంపు బిలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26: ఆంధ్రప్రదేశ్ జీతాల చెల్లింపు, అనర్హతల తొలగింపు సవరణ బిల్లును ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం శాసనసభలో ప్రవేశపెట్టారు.

మంత్రులకు, ఉభయ శాసనసభల అధ్యక్షులకు యిస్తున్న నివాసభవనాల భత్యాన్ని 250 రూపాయలనుండి 500 రూపాయలకు పెంచటానికి యీ బిల్లు వుద్దేశించబడినది. ఈ పెంపుదల 1967 మార్చినుండి అమలులోనికి వస్తుంది.

ప్రభుత్వ భవనాలలో వుంటున్నప్పటికీ, ప్రయివేటు భవనాలలో వుంటున్నప్పటికీ మంత్రులనివాసాల నిర్వహణకు అయ్యే ఖర్చును, భవనాలలోని సామగ్రి ఖర్చును గూడ యిప్పటి వలెనే ప్రభుత్వమే భరించాలని గూడా ఈ బిల్లులో నిర్దేశించారు.

శాసనసభ్యుల జీతాల పెంపు

శాసనసభ్యుల వేతనాన్ని గూడ 250 రూపాయల నుండి 350 రూపాయలకు పెంచాలని యీ బిల్లులో నిర్దేశించారు.

కాకినాడ-సామర్లకోట షటిల్ బస్సు సర్వీసు

ఆర్. టి. ఎ. అనుమతి: ప్రయాణీకుల సంఘం కృతజ్ఞతా తీర్మానం

కాకినాడ, జూన్ 26 : కాకినాడ—సామర్లకోటలమధ్య షటిల్‌బస్సు శాశ్వతంగా నడపడానికి కాకినాడ ఆర్. టి. ఎ. రూటు మంజూరు చేశారని తూర్పుగోదావరిజిల్లా, కాకినాడ పట్టణ ప్రయాణికులసంఘం యూజమాన్యం కమిటీవారి ఇటీవల సమావేశంలో కార్యదర్శి శ్రీ కృష్ణాజీ పేర్కొన్నారు.

ఆర్. టి. ఎ.ను అభినందించారు. ఈబస్సు ఏర్పాటును సంఘంవారు గత అయిదు ఆరు సంవత్సరాలుగా కోరుతున్నారు.

రాజమండ్రి—కాకినాడలమధ్య నాన్‌స్టాప్ బస్సును ప్రదేశపెట్టాలన్న సంఘవారికోర్కెను ప్రభుత్వం ఆమోదించలేదని, త్వరలో ఆమోదించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఇటీవలికాలంలో జరుగుతున్న రైలు ప్రమాదాలను ప్రస్తావించారు. కేంద్రమంత్రి శ్రీ పూనాచా, ఉపమంత్రి శ్రీ చతుర్వేదిల వైఖరిని విమర్శించారు. రైలుప్రయాణీకుల భీమాపథకాన్ని ప్రవేశపెట్టవలసిందిగాకోరారు.

సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. అచ్యుతరామయ్య సమావేశానికి అధ్యక్షతవహించారు.

పోర్టు, రైల్వేస్టేషనుల మీదుగా అదనంగా ఒక సిటీబస్సును ఏర్పాటు చేయాలని కాకినాడ ఆర్. టి. ఎ.ను కోరుతూ తీర్మానించారు.

కాకినాడ—రాజమండ్రిలమధ్య నాన్‌స్టాప్ బసును నడపాలని, దూరపు రూట్లలో స్లీపర్‌బస్సులు ఉండాలని కోరారు. కాకినాడ—సామర్లకోట షటిల్‌బస్సు ఏర్పాటుకు ఆర్. టి. ఎ.ను అభినందిస్తూ తీర్మానించారు. (స్వ. వి)

నిరాటంకముగాను, ఆకర్షణీయముగాను వ్రాయుటకు
బిల్ సిరా
ఇండస్ట్రియల్ టిన్కర్స్ కార్పొరేషన్ మద్రాసు-11. • బెంగుళూరు
ఐరిస్ సిరాకు సోల్ ఏజెంట్లు

మా 118 వ బ్రాంచి ప్రారంభము
చిలకలూరిపేటలో
గుంటూరు జిల్లా,
మా క్రొత్త బ్రాంచికి
ఈ రోజున
శ్రీ మద్ది సుదర్శనం పార్లమెంటు సభ్యులు) రిబ్బన్
ప్రారంభోత్సవము జరుపబడునని
ప్రకటింప సంతసించుచున్నాము
మీ యందరి ఆదరాభిమానాలను అపేక్షిస్తున్నాము.
ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్
(రిజిస్టర్డు ఆఫీసు: మచిలీపట్నం, — సెంట్రల్ ఆఫీసు: హైదరాబాద్)

2వ వారం
విజయవాడ...విజయ్, గుంటూరు...కృష్ణమహల్
రాజమండ్రి ... శ్యామల
కలర్ ఫుల్‌గా

నైట్ ఇన్ లండన్
(క్రిస్టమస్ కలర్)
బిస్వజిత్, మాలాసిన్హా, హెలెన్, జానీవాకర్
దర్శకుడు: బి. జి. సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
—వైజయంతి

150 వ రోజు
శ్రీ ఉదయశ్రీ పిక్చర్స్ వారి
అమాయకుడు
దర్శకత్వం: అడ్డాల నారాయణరావు
సంగీతం: బి. శంకర్
ఆంధ్ర: రాయల
నిడదవోలు: త్రిగౌరి
నైజాం: ఉషా

త్వరలో 4 విడుదల!
శ్రీకాంత్ ప్రొడక్షన్స్
మనసంసారం
దర్శకత్వం: C.S.రావు B.A.(Hons)
నిర్మాతలు: S.L.నహాతా, S.సౌందప్పన్
మాటలు: పినిసెట్టి
సంగీతం: ఎస్.పి.కోదండపాణి

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor S. Sambhu Prasad. Phone Vijayawada 5667 5226